## కథ

ఫోను... చీకట్నే... గోలగోలగా!

అబ్బా మళ్ళీ...! తెల్లారడం భయం! దాని దగ్గిరే వేళ్ళాడాలి! ఆ వేళ్ళాడే మనిషి ఇంట్లో లేనే లేడుగా? ఇంకా ఎవరి కోసం?

కాస్సేపు ఆగింది...మళ్ళీ మొదలు!

"రజనీ...! చూడరాదూ...? మురళేనేమో! చూడు తొందరగా!"

"చూస్తున్నా నత్తయ్యా!"

ఆగింది ఫోను.


రజని వంటింట్లోకి రాగానే రుక్మిణి అడిగింది. "ఎవరూ ఇంత పొద్దున్నే? మురళేనా?"

"కాదు... శ్రీలత... గోవానించి..."

"మురళి మాట్లాడలేదా?"

"...ఆ అమ్మాయే మాట్లాడింది."

"ఆ అమ్మాయికి నీతో ఏంపనీ? ఏం మాట్లాడింది?" అంటూ అత్తగారు ఆశ్చర్యపడుతూ చూసింది.



# మురళీ వాళ్ళమ్మ

## -రంగనాయకమ్మ

రజని కొంచెం తటపటాయిస్తూ "హోటల్ నించే చేసింది. సముద్ర పొద్దుకి బైల్దేరుతున్నారట... 'ఇప్పుడే బైల్దేరుతున్నాం. భలే ఎంజాయ్ చేస్తున్నాంలే రజనీ! నువ్వుంటే చాలా బాగుండేది' అంది" అని రజని పాఠం అప్పజెప్పినట్టు చెప్పింది.

రుక్మిణి మళ్ళీ ఆశ్చర్యపోతూ "మురళి లేడా అక్కడ?" అని రెట్టించి అడిగింది.

"పక్కనే వున్నట్టున్నాడు. 'ఏం మురళీ' అని పక్కన ఎవరితోటో మాట్లాడినట్టే అనిపించింది. 'ఏం వుంది లే మాట్లాడ్డానికి' అనుకున్నాడేమో!"

"అదేం మాట? వెళ్ళి రెండు రోజులైంది. ఇంట్లో ఎలా వున్నారో కొంచెం అడగొద్దూ?" అంటూ రుక్మిణి మొహం చిట్లించింది.

మళ్ళీ... ఫోను!

రజని గబగబా వెళ్ళింది.

ఈసారి మురళే! "ఏం లేదు...ఇందాక లత గమ్మున పెట్టేసింది. ఏం చేస్తున్నారు? అమ్మ ఏం చేస్తోంది?"

"...ఇప్పుడే లేచాం. అత్తయ్య వంటింట్లో వున్నారు. పిలవనా?"

"వొద్దులేగానీ... జ్వరం తగ్గిందా నీకు?" రజని నవ్వింది. "అదేం జొరం? ఏదో కొంచెం వొచ్చింది. ఎప్పుడో తగ్గింది."

"నువ్వు కూడా వొస్తే బాగుండేది రజనీ!"

"అస్తమానూ వెళ్తోనే వుంటావుగా? ఇంకెప్పుడైనా వొస్తాను."

"మళ్ళీ వొచ్చే నెల్లోనే రావాలి. కానీ అప్పుడంతా డైరెక్టర్లతో మీటింగులూ అదీ బిజీగా వుంటుంది. ఇప్పుడు చాలా లీజర్‌గా వున్నాం... సరేలే. ఇప్పుడేం చేస్తాం?... అంతేగా? పెట్టెయ్యనా?"

"ఎప్పుడొస్తున్నావు?"

"మరిచే పోయాను. రేపు రాత్రికే. పది దాటుతుందేమో!అన్నట్టు నిన్న నీకో చీర సెలక్ట్ చేసింది లత!"

"ఎందుకూ? ఇప్పటికే బోలెడున్నాయి. వొద్దు."

"కొనేశాక ఏం చెయ్యాలి? లతకి ఇచ్చెయ్యనా?"

"....నీ ఇష్టం."

"సరదాకి అన్నా లెద్దూ! మరి పెట్టెయ్యనా?"

"సరే."

కొంచెం నవ్వు మొహంతో వంటింట్లోకి వెళ్ళింది రజని "మురళి చేశాడత్తయ్యా!"

"అదే అనుకున్నాలే. ఇప్పటికి తెలివి వొచ్చిందేమో! ఏం అన్నాడు?"

"రేపు రాత్రికి వొస్తున్నాడట..."

అని వూరుకుంది రజని. "చీర కొన్నాడట. లత సెలక్ట్ చేసిందట. చాలా చీరలు వున్నాయి కదా అంటే, అయితే లతకి ఇచ్చెయ్యనా అన్నాడు" అని కూడా చెప్తే, అలాంటి సరసాలంటే అత్తగారికి చాలా కోపం వొస్తుందని తెలుసు రజనికి. కొన్ని మాటలు అత్తగారు అస్సలు సహించదని బాగా తెలుసు.

"రేపు... వొస్తున్నాడట..." అని మళ్ళీ ఆ రెండు మాటలే చెప్పి, పనిలో పడింది రజని.

పగలంతా పది సార్లు ఫోన్లు! "మిస్టర్ మురళీ మోహన్ వున్నాడా, వున్నాడా" అంటూ మద్రాసు నించీ, సేలం నించీ, బెంగుళూరు నించీ, ఏవేవో వూళ్ళు!

"లేదు, లేదు. గోవా వెళ్ళాడు. రేపు వొస్తాడు" అని వొకటే పాట పాడాల్సి వొచ్చింది రుక్మిణి. రజని వుంటే తనే చూసుకుంటుంది గానీ, రజని ఆఫీసుకు వెళ్ళింది.

రాత్రి పడుకోబోయే ముందు గోవా నించి ఫోను! శ్రీలత మళ్ళీ!

"హాయ్ రజనీ...!"

"మీరా?..." నిరుత్సాహ పడింది రజని.

"రజనీ... ఇవాళంతా భలే ఎంజాయ్ చేశాంలే! అబ్బా... తెగ తిరిగాం. కాళ్ళు పడిపోయాయనుకో!... ఒకటే తలపోటు! మురళి లేక పోతే చచ్చి వుండేదాన్ని. తల మర్దనా చెయ్యడం భలే వొచ్చే మురళికి!

'తగ్గిందిలే బాబూ' అన్నా వినకుండా... అబ్బా, ఎలా గిచ్చు తున్నాడో చూడూ, మీద పడీ!

ఇందాకా అలాగే, చెయ్యి పట్టుకుని లాగి రెక్క విరగ్గొట్టినంత పని చేశాడు... అబ్బా, అలా గిచ్చుతావేం?" అని లత కేకలు పెడుతోంది, ఫోనులో!

రజని ఆశ్చర్యపోతూ వింటోంది.

మురళి లాక్కున్నాడు ఫోను. కంగారు కంగారుగా అంటున్నాడు "ఛాఛా! అంతా అబద్ధం! నమ్మకు! నీతో తిట్టించాలని అలా చెప్తోంది... ఇందాక... నీళ్ల వేపు వెళ్ళి పోతోందని... చెయ్యి పట్టుకుని కొంచెం ఆపానంతే. కెరటాలు లాగేశాయంటే మాలో ఎవ్వరికీ ఈత రాదు ఖర్మ! అమ్మాయి పని బాగానే అయ్యేది ఈ పాటికి. రక్షించాననే కృతజ్ఞతైనా లేకుండా ఎలా చెప్తోందో నీకు!"

రిసీవర్ లత లాగేసుకుంది మళ్ళీ. "మురళీవే అబద్ధాలు రజనీ! కావాలంటే శ్రీనివాస్‌ని అడుగు.

చెయ్యి విరగొట్టినంత పని చేసి... తర్వాత మళ్ళీ తనే మర్దనాలు చేశాడనుకో! అయినా ఇంకా బాధగానే వుంది... ఇదిగో మురళీ! మళ్ళీ చెయ్యి లాగుతావేం? ఈసారి నిజంగా విరిగి పోతుంది... ఇక నువ్వే పోషించాలి నన్ను."

ఫోను కోసం పెనుగులాట జరుగుతున్నట్టుగా అనిపించింది రజనికి.

మళ్ళీ శ్రీలతే- "...ఆఫీసులో రోజూ నా దగ్గిర యాలక్కాయలన్నీ లాక్కుని తినేస్తాడు. జీన్స్ కొని పెట్టమంటే, 'నీ యాలక్కాయలు అంత ఖరీదా' అంటున్నాడు చూడు రజనీ! ఇలాంటి వాణ్ణి ఏం చెయ్యాలి?"

ఫోను మళ్ళీ మురళి చేతుల్లోకి మారింది.

"లత మాటలకేం గానీ, ... ఏం చేస్తున్నారు? అన్నాలు తినేశారా? అమ్మ నిద్ర పోతోందా?"

రజని కంఠం పెగల లేదు.

"రజనీ! హలో... రజనీ?"

"ఆ... వున్నాను... ఇప్పుడే తిన్నాం. అత్తయ్యేదో చదువుకుంటున్నట్టున్నారు."

"మేం ఇంకా ఇప్పుడు హోటల్‌కి బైల్దేరాలి. రోజంతా ఈ గడ్డీ ఆ గడ్డీ తింటూనే వున్నాం అనుకో... మరి పెట్టెయ్యనా?"

"ఆ..."

"అమ్మకి జ్వరం పూర్తిగా తగ్గిందా?"

"జ్వరం అత్తయ్యకి కాదు, నాకే. తగ్గిందని పొద్దున్నే చెప్పాగా?"

"అవున్లే! మర్చి పోయా! పెట్టేస్తున్నా"

"వూ..."

రజని నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ అత్తగారి గది వేపు బైల్దేరింది.

"...మురళే అత్తయ్యా!"

"అదే అనుకున్నా ఇంత సేపు మాట్లాడుతోంటే"- కోడలి మొహం చూస్తోంటే ఆశ్చర్యం వేసింది రుక్మిణికి

"... అలా వున్నావేం? ఏమైంది? రేపు రావడం



## పూజాబాత్రా అక్కసు

'విరాసత్' సినిమా హిట్టయినా సరైన బేరాలు రాక వినుగ్గా ఉన్న పూజాబాత్రా తోటి హీరోయిన్ల ప్యాపులారిటీ మీద తన అక్కసు నంతా వెళ్లబోసుకుంది. నిజంగా సినిమాల్లేక పోయినా వారి సినిమాలు చేస్తున్నాం, వీరి సినిమాలు చేస్తున్నాం అని దొంగ స్టేట్‌మెంట్ లిచ్చేవాళ్లు కొందరైతే, మరికొందరు సెక్సీ ఫోటోలకి ఫోజులిచ్చి పత్రికల్లో తమ గురించి వ్రాయించుకుంటారు. నేనివేమి చేయను గనుకే నాకు సరైన గుర్తింపులేదు అంటోంది.

లదా ఋంళ:

"అబ్బే ఏం లేదు..."

"ఏమన్నా అన్నాడా?"

"అదేం కాదు..."

"...షిసిగించకు రజనీ! 'ఏం లేదు, లేదు' అనేస్తే నమ్మడానికి నేనేం చిన్న పిల్లనా? ఏం లేకపోతే అలా ఎందుకున్నావు? చెప్పాలనిపిస్తే చెప్పు! లేకపోతే వెళ్ళి పడుకో!" అనేసి రుక్మిణి, మొహం పుస్తకం వేపు తిప్పుకుంది.

రజని కొంచెం సిగ్గు పడుతూ తల వాలేసి నించుంది– "అది కాదత్తయ్యా!... ఆ శ్రీలతేవిటి, అంత చదువుకుంది, పెద్ద వుద్యోగం చేస్తోంది. ఎలా మాట్లాడాలో తెలీదా? రోజంతా బాగా తిరి గారటా... తలనెప్పి చంపేసిందటా... 'మురళికి తల పట్టడం బాగా వొచ్చే' అంది... 'ఇదిగో, ఎలా గిచ్చుతున్నాడో చూడూ' అని అరిచింది. అంతా పిచ్చిపిచ్చిగా మాట్లాడింది..."

రుక్మిణి నిర్ఘాంత పోతూ వింటోంది.

"...మవ్వే మన్నావూ?"

"ఏమో! నేనేం అనలేదు...నాకేం తోచలేదసలు... అయినా, ఏమన్నా అంటే, మురళి గురించి నేనేదో అనుమానపడుతున్నట్టు అనుకోదూ?"

రుక్మిణి కోపంగా "ఏం, అనుమానపడితే తప్పా? వెకిలి వేషాలు వేస్తోంటే అనుమాన పడక ఏం చేస్తారు?" అంది.

"ఛీఛీ! నా కలాంటి అనుమానం లేదత్తయ్యా నిజంగా... ఆ అమ్మాయి నాతో అలా చెప్పడం ఏం బాగుంటుందని అంటున్నానంతే."

"ఏం, చేసింది తప్పు కాకపోతే చెప్తే ఎందుకు బాగుండదూ?"

"అవునమకోండీ!" అని రజని కొంచెం నవ్వింది. శ్రీలత మాటలకి, అత్త గారికి చాలా కోపం వొచ్చిం దని రజనికి బాగా అర్థమైంది.

"మరి మురళి ఏం అన్నాడు?"

"... ఏం అన్నాడూ? ఆ... 'కాదూ నీళ్ళ దగ్గరికి వెళ్తోంటే, పడి పోతుందేమోనని చెయ్యి పట్టుకున్నానంతే' అనో ఏదో అన్నాడు..." అంత కన్నా చెప్పడానికి భయం వేసింది రజనికి.

"బాగానే వుంది 'సహాయం' చెయ్యడం! తల నెప్పికి మర్దనాలు చేస్తాడు! ప్రమాదాల నించి రక్షి స్తాడు! చాలా బాగుంది" అని రుక్మిణి మొహం చిట్లించింది.

"పడుకుంటా నత్తయ్యా, నిద్రొస్తోంది" అని కదిలిందది రజని.

"మనసు పాడుచేసుకోకు" అనలేదు అత్తగారు. పైగా "అసలు అంతసేపు వాళ్ళ మాటలన్నీ ఎలా విన్నావు? 'మీ ఇద్దరికీ బుద్ధి లేనట్టుందే' అనేసి ఫోను పెట్టెయ్యక, వాళ్లేం వాగితే అది వింటూ నించున్నావా?" అంది కోపంగా చూస్తూ.

తెలుసు అత్తగారి పద్ధతి రజనికి. కొంచెం నవ్వి, నెమ్మదిగా వెళ్ళి పోయింది.

మురళి గురించి రజనికి నిజంగానే ఆందో ళన లేదు, కొంచెం ఆశ్చర్యమేగానీ. మనసు పాడుచేసుకునేంతగా ఆ ఆశ్చర్యమూ లేదు.

మనసు పాడయ్యేంతగా ఆందోళన అంతా రుక్మి ణిని పట్టుకొంది. 'ఏదో చిన్నతనం లే. ఏదో సరదాగా వున్నార్లే. ఒక్క చోట పనిచేసే వాళ్ళు ఆ మాత్రం చనువుగా వుండరా' అని ఇన్నాళ్ళూ అనిపించినట్టుగా ఇప్పుడు అనిపించడం లేదు. ఇది చిన్నతనమా? 'సరదాగా' వుండడమా? అన్నిటికీ సరిపెట్టుకుంటూ పోతే,అన్నీ తప్పులేనట్టే కనపడ తాయి.

ఒకసారా, రెండు సార్లా? ఎప్పుడూ ఏదో ఒక వంకర పని జరుగుతానే వుంది! ఇప్పుడేదో 'కంపెనీ టూరులో తిరుగుతూ సరదాగా వున్నార్లే' అనుకో డానికి లేదు. ఇంట్లో వున్నప్పుడైతే మాత్రం ఫోను రావడం భయం! పరిగెత్తుతాడు. చాలా సార్లు ఆ అమ్మాయే!

"హలో, యార్! బోలో!" అంటాడు.

"అదేం పలకరింపు?" అంటే "మా కంపెనీ భాష అంతే లేమ్మా!" అంటాడు.

మొదట కాసేపు ఆఫీసు సంగతులు నడుస్తాయి. ఈయన గ్రూపు కన్సల్టెంటు! ఆవిడకేవో సలహాలు అవసరమవుతాయి. అది అయ్యాక ఇక అక్కణ్ణించీ ఏవిటేవిటో కబుర్లు! ఎవరు వింటారు ప్రతి సారీ? అరగంట దాటితే గానీ ఫోను వదలడు.

కంపెనీ నించి వచ్చేదే రాత్రి పది దాటాక! వొచ్చినప్పటి నించీ మళ్ళీ ఫోన్లే! ఆదివారం అయితే రోజంతా అదే గోల! ఇంట్లో వున్నాడన్న పేరే గానీ... వుండేది ఫోను దగ్గిరే! ఏమన్నా అంటే... కంపెనీ మేటర్సు! అర్జంటు వ్యవహారాలు! ఎక్కడెక్కడి నించో ఈయనతో కన్సల్ట్ చేస్తారు.

పోనీ కంపెనీ సంగతులైతే అదో దారి. మధ్యలో శ్రీలత వ్యవహారం వొకటీ! ఆఫీసులో ఎలాగూ కలు స్తారు, ఇంటికొచ్చాక కూడా కబుర్లేనా? రాత్రి పూట కూడా ఆ అమ్మాయితో కాలక్షేపాలు సాగాల్సిందే!

తనకి వచ్చిన మనిషిని తనే ఎంచుకుని తన ఇష్టం మీదే పెళ్ళి చేసుకున్నాడు. మొదట్లో సంతోషంగా ఏం వున్నాడో ఏమో! తర్వాత ఆ ధ్యాసే వున్నట్టు కనపడదు.

తన జీవితంలోకొచ్చిన మనిషితో మాట్లాడుకో డానికి రోజుకి పది నిమిషాలు టైము లేదు! ఆఫీసులో మనుషుల కోసం గంటలు గంటలు టైము పెడతాడు! పైగా ఆనందంగా!

అదంతా 'సరదా'గానా? కాలక్షేపంగానా? పరాయి ఆడపిల్లని చేతులు పట్టుకుని లాగడాలా! తలకి మర్దనాలా!

ఎవరికన్నా పిచ్చి వాళ్ళకి చెప్పమను! వాళ్లయితే నమ్ముతారు, ఎవర్ని నమ్మిస్తాడు, ఇలాంటి మాటలు చెప్పి?

రజనికి అనుమానం లేకపోతే అది ఆ అమ్మాయి బుద్ధిలేనితనం!... లేకపోతే సిగ్గుమాలిన తనం! ఏదైతే నేం?

చాప కింద నీరు లాగా పాకిపోతున్నట్టే వుంది వ్యవహారం!

ఇంకా సందేహం ఏమిటి?

మురళి అవతారం ఈనాటికి... ఇలా తేలిందా?... మురళేనా ఈ మనిషి!

నిలువెల్లా ఆదర్శాలతో తొణికిస లాడుతూ అగ్నిలాగా వుండే వాడు! ఎలాంటి బిడ్డ ఎలా తయారయ్యాడు, ఈ కంప్యూటరు కంపెనీ వుద్యోగంలో పడి!

రుక్మిణి కళ్ళల్లో నీళ్లు తిరిగాయి.

జ్ఞాపకాల్లో దృశ్యాలు మారి పోతున్నాయి.

పదిహేడేళ్ల క్రితం!...

అర్ధరాత్రి చీకట్లో... తల్లీ కొడుకు లిద్దరూ వాకిట్లో కూర్చుని కంటికీ మంటికీ ఏక ధారగా ఏడ్చారు.

అప్పుడు మురళికి పదమూడేళ్లు!

భార్యా బిడ్డల్ని ప్రేమించే హృదయం లేని తండ్రితో ఆ తల్లీ కొడుకు లిద్దరికీ... ఏనాడూ శాంతిగా గడవలేదు. ఏనాడూ సంతోషంగా గడవ లేదు. అయినా కాలం నిశ్శబ్దంగా సాగిపోతూనే వుంది.

అప్పటి దాకా భర్తలో అంత నీచత్వం ఊహించ లేదు రుక్మిణి.

ఆ రోజు... తల్చుకోడానికే... మనస్కరించదు... రహస్యం అంతా బైట పడింది.

అయినా ఆ భర్త... ఏ మాత్రమూ తడబడలేదు. భార్యకి తెలిసి పోయిందని లక్ష్యమే లేదు. "ఇప్పుడు నీకేం లోటు చేశాను?" అన్నాడు. జంకూ గొంకూ లేకుండా మళ్ళీ మళ్ళీ అదే మాట అన్నాడు.

"చెప్పు! ఇప్పుడు నీకేం లోటు చేశానో చెప్పు! నీకు తిండి పెట్టడం లేదా? పిల్లాణ్ణి చదివించడం లేదా? చెప్పు!" అన్నాడు.

ఏం జవాబు వుంటుంది భార్యకి?

అతను పెట్టే తిండితో పూట గడుపుతోన్న భార్యకి, భార్యా బిడ్డలకి ఏం లోటు చేశాడో తెలీని వాడికి, ఏం లోటు చేశాడో చెప్పాలంటే, ఏం జవాబు వుంటుంది భార్యకి?

మారు మాట్లాడకుండానే అక్కడి నించి వెళ్ళి పోయింది రుక్మిణి.

అతను నిద్ర పోయాడు. మురళి నిద్ర పోయాడు.

రుక్మిణి తిండి మానుకుని, నిద్ర మానుకుని, వాకిట్లో చీకట్లో కూర్చుని ఏడ్చింది... ఏడ్చింది. ఏడుస్తూనే వుంది.

మురళి నిద్ర కళ్ళతో వొచ్చి తల్లి పక్కన చేరి భుజం మీద మొహం ఆన్చాడు. "అమ్మా! ఎందుకూ? ఎందుకూ?" అని కలవర పడ్డాడు.

చాలా సేపు చెప్పలేక పోయింది అమ్మ.

అమ్మతో పాటు మురళి కూడా ఏడ్చాడు. ఎందుకో తెలీకుండానే, అమ్మతో కలిసి ఏడ్చాడు.

"వొద్దు! వొద్దు!" అని అమ్మ వారించింది. కొడుకు ఏడుపు ఆపడానికి తన ఏడుపు ఆపుకుని చెప్పింది– "మీ నాన్న... ఇంకో కాపరం పెట్టాడు ఇంకో ఇంట్లో" అని! తనతో ఏం మాటలు అన్నాడో కూడా చెప్పింది.

ఏం అర్థమైందో గానీ మురళి ఎంత కోపం తెచ్చుకున్నాడో! ఎంత వుడికి పోయాడో!

ఇద్దరూ అలాగే కూర్చున్నారు, నిస్సహాయంగా.

"అమ్మా! ఏం చేద్దాం?" అన్నాడు హఠాత్తుగా.

ఆ మాటలు గుర్తొస్తే... రుక్మిణికి ఇప్పటికీ శరీరం పులకరిస్తుంది.

"ఏం చేద్దాం అమ్మా?" అన్నాడు మళ్ళీ మళ్ళీ.

ఏదో చెయ్యాలి! ఏడవడం కాదు. ఇంకేదో చెయ్యాలి? – అంటున్నాడు.

తనే మార్గం కూడా చూపించాడు.

"ఛీఛీ! ఇక్కడ వుండొద్దు!" అన్నాడు ఆగ్రహంగా.

"వుండక ఏం చేస్తాం నాన్నా? ఎక్కడికి పోతాం? ఎలా బతుకు తాం?" అనబోయి మాటలు ఆపు కుంది. ఎలాగో బతకాలి. బతక్క పోతే చావాలి.

"మరి నీ చదువు?"

"మానేస్తా!" తొణుకూ బెణుకూ లేకుండా అన్నాడు. వీడి 'తిండీ,' 'చదువూ' ఎవడిక్కా వాలి?"


నమ్మకం కలిగింది కొడుకు మీద రుక్మిణికి.

నెల తిరిగేటప్పటికి వాళ్ళ 'కల' నిజమైంది. వాళ్లది కాని కొంపలో నించి కట్టుగుడ్డలతో బైట పడ్డారు. వాళ్ళ గూడు వాళ్ళు ఏర్పర్చు కున్నారు.

స్నేహితులు సహాయం చేశారు.

రుక్మిణికి, సంగీత పాఠాలు చెప్పకునే పాటి విద్య తెలుసు. కానీ, దాని మీద ఆధారంతో బతక లేమని చిన్న స్కూల్లో ఆయాగా చేరింది.

భర్తగారు వొచ్చి పడి "నీకేం లోటు చేశాను?" అన్నాడు మళ్ళీ మళ్ళీ.





## మీనా

### అందాల ఆరబోత

తెరమీద బొడ్డూ, తొడలూ చూపించి వొప్పించగల నేర్పూ, అందం రమ్యకృష్ణ, రంభలకే కాదు నాకూ ఉందంటూ నిరూపించడానికే గ్లామరు పాత్రలు చేస్తున్నానంటోంది మీనా. అయినా నేను చూపించే శృంగారం అసభ్యంగా ఏం ఉండదే? డబ్బు పెట్టి టిక్కెట్టు కొన్న ప్రేక్షకులకి తగినంత సంతృప్తిని అందించడానికి ఆ మాత్రం చూపిస్తే తప్పేలేదని తనని తాను సమర్థించుకుంటోంది.

"నా కొడుకుని నేను తీసుకుపోతా" అని అందరి ముందూ గంతులేశాడు.

మురళి ఆగ్రహంతో కళ్ళు ఇంతింత చేసి "ఎవడ్రా నీ కొడుకు? తల్లి లేకుండా కొడుకెక్కణ్ణుంచి వొచ్చాడనుకున్నావు? ఇంక నేను అమ్మకొడుకునే. ఫో ఫో!" అని తండ్రిని ఛీత్కరించాడు.

పదమూడేళ్ళ పసితనంలో తల్లికి అండగా తల్లి పక్కన నిల్చబడ్డాడు!

భార్యా బిడ్డల బెడద నిజంగా వొదిలి నందుకు తండ్రి లోలోపల సంతోషిస్తూ తిరిగి చూడకుండా మాయ మయ్యాడు.

"వాణ్ణి అంత తేలిగ్గా వొదిలి పెట్టకూడదు. కోర్టుకి లాగి భరణం కక్కించాలి. లేక పోతే మురళి ఎలా చదువుకుంటాడు?" అన్నారు స్నేహితులు.

"ఛీఛీ! వాడి డబ్బుతో చదువుకునే కంటే కూలీ పని చేసుకుంటా" అన్నాడు మురళి. రెండో నెలలో... మనియార్డరు పంపించాడు తండ్రి.

రుక్మిణి తటపటాయిస్తోంటే, "వాడి డబ్బా? తీసుకోవద్దు" అని తల్లిని హెచ్చరించాడు మురళి.

"మనం అడగ లేదు. తనే పంపించాడు కదా?... తీసుకోక పోతే నీ చదువుకి ఇబ్బంది అవదూ రేపటి మంచీ?" అంది తల్లి.

మురళి వొప్పుకోలేదు– "మన మీద ఏమీ ప్రేమ లేని వాడు ఇచ్చే డబ్బుతో నేను చదువుకోవాలా? ఛీఛీ! నాకు ఇష్టం లేదు...నీకెందుకు? నేను తప్పకుండా చదువుకుంటాముగా? ఆ డబ్బు లేక పోయినా చదువుకుంటాను" అన్నాడు ధీమాగా.

"పెద్ద చదువుల్లోకి వెళ్తే చాలా ఖర్చవుతుందం టారుగా?" అంది తల్లి.

"ఫర్వాలేదమ్మా! పెద్ద చదువులు లేకపోతే ఏం పోయింది? వుద్యోగం చేస్తూ చదువుకుంటా" అన్నాడు మళ్ళీ మళ్ళీ.

తండ్రి చేసిన అన్యాయానికి కొడుకు అంత పట్టుదలగా వున్నందుకు రుక్మిణి పొంగి పోయింది. నాలుగు రోజుల తర్వాత మనియార్డరు తిరగ్గొట్టారు.

ఆనాటి మంచీ తల్లికి కొడుకు, కొడుక్కి తల్లీ ఆధారం.

ఆ ఇద్దరికీ అండ ఒకరిద్దరు బంధువులూ, స్నేహితులూ!

రుక్మిణి ఆయా పని చేస్తూనే కుట్టుపని నేర్చుకుంది. ఇద్దరు ముగ్గురు పిల్లలకి సంగీతం పాఠాలు కుదుర్చు కుంది.

మురళి, తల్లి మాటే వేదంగా అనుసరించాడు. పెట్టిన తిండి తిన్నాడు. ఇచ్చిన బట్ట కట్టాడు. కాళ్ళకి చెప్పులు లేకపోయినా లక్ష్య పెట్టకుండా స్కూల్లో తిరిగాడు. పుస్తకాలు లేకపోయినా స్నేహితుల ఇళ్ళ చుట్టూ తిరిగి చదువుకున్నాడు. 'ఇది కావాలి, అది కావాలి' అని తల్లిని ఏనాడూ ఇబ్బంది పెట్టలేదు.

పిల్లాణ్ణి చూసి ముచ్చటపడని వాళ్ళు లేరు. ఆ తల్లీ కొడుకులకు సాయాలు చెయ్యడానికి సంతోషపడని వాళ్ళు లేరు.

కానీ, ఆ తల్లీ కొడుకులు స్నేహితుల డబ్బు సహాయాన్ని ఏనాడూ ఒప్పుకోలేదు. ఎన్ని లోట్లు వున్నా ఎన్ని అవసరాలు వున్నా, ఎక్కడి కక్కడ సరిపెట్టుకోవడమే ఆనందంగా రెండో ఆలోచన లేకుండా కాలం గడిపారు.

తమ బతుకు తాము బతకడమే తమ లక్ష్యం అయినట్టూ, తమ లక్ష్యమే తమ జీవితం అయి నట్టూ, అన్ని ఇబ్బందుల్నీ ఓర్చుకుంటూ కాలం గడిపారు.

మురళి ఎప్పుడూ చదువులో మునిగి ఉత్సాహంతో పొంగి పోతూ వుండే వాడు. కాలేజీ మేగజైన్స్ లోనూ ఇక్కడా అక్కడా కవిత్వాలు రాసే వాడు, చెట్లమీదా, పిట్టలమీదా. విద్యార్థి సంఘాల్లో వుప న్యాసాలిచ్చే వాడు, విద్యార్థుల హక్కులమీదా అవసరాలమీదా. ఎక్కడే మీటింగు వున్నా అక్కడికి పరిగెత్తే వాడు. ఏనాడూ ఆడంబరాల వేపు చూడలేదు. ఆ కాలంలో ఇస్త్రీ బట్టలంటే ఏమిటో ఎరగడు.

ఒకరికి ఒకరుగా బతుక్కొస్తున్న ఆ తల్లీ కొడుకులకు పది పన్నెండేళ్ళ కాలం కనురెప్ప పాటులాగా గడిచి పోయింది. పట్టిందల్లా బంగారం అయినట్టు, రాసిన పరీక్షలన్నీ పాసవుతూ వచ్చాడు మురళి. ఇరవై రెండేళ్ళ వయసులో చిన్న కంప్యూటర్ సెంటర్లో వుద్యోగానికి చేరి పోయాడు. మొదటి సంవత్సరంలో రెండు కంపెనీల్లోకి మారాడు.

వుద్యోగం దారి వుద్యోగానిదీ, చదువు దారి చదువుదీ. ఎప్పుడూ ఏదో ఒక పరీక్షలకి చదువుతూనే ఆట లాగా కాలక్షేపం చేసేవాడు.

వుద్యోగం వున్నా, పరీక్షలు వున్నా, వుత్సాహంగా మీటింగులకు పరిగెత్తే వాడు. పుస్తకాల షాపుల వెంట తిరిగి పాతవీ కొత్తవీ పుస్తకాలు తెచ్చుకునే వాడు. వారం రోజుల పేపర్లన్నీ ముందేసుకుని తనకి నచ్చినవన్నీ కత్తిరించుకుని కవర్లలో పెట్టుకునే వాడు. టేప్ రికార్డరు పెట్టుకుని గంటలు గంటలు పాటలు వినే వాడు. ఏ మాత్రం టైమ్ దొరికినా లైబ్రరీల్లో కూర్చునే వాడు. తనకి నచ్చిన పుస్తకాలన్నీ తల్లికి చదివి వినిపించే వాడు. ఆ రోజుల్లో ఇంటా బైటా అన్నీ తనే అయి తిరిగే వాడు.

మూడేళ్ళ కాలంలోనే నాలుగు కంపెనీలు మారాడు. మేనేజిమెంటు పరీక్షలు రాసి వుద్యోగంలో 'ఎదిగాడు.' ఇంకా 'ఎదుగు'తూనే వున్నాడు.

"అమ్మా! ఇప్పుడు నా జీతం ఎంతనుకున్నావు?" అన్నాడు ఒక రోజు హఠాత్తుగా.

"ఏమోలే. ఎంతైతే ఏం లే !అంది అమ్మ నవ్వుతూ.

"అలా తీసెయ్యకు, పన్నెండు వేలు."

"ఛా!"

"ఛా ఏమిటి? సంతోషిస్తారా? ఛా అంటారా?"

"ఎందుకు సంతోషించమా?"

మళ్ళీ ఎప్పుడో హఠాత్తుగా "అమ్మా! నాకు ప్రమోషన్ వొచ్చింది" అంటాడు.

లేక పోతే "మా కంపెనీలో నాకు అవార్డు వచ్చింది" అంటాడు. లేకపోతే ఇంకేదో అంటాడు.

"ఈ సంవత్సరం మా కంపెనీకి టార్గెట్ ఎంతో తెలుసా? వంద కోట్లు."

"అంటే?"

"అంత బిజినెస్ చెయ్యాలని డైరెక్టర్ల బోర్డు నిర్ణయించింది.

అసలు 'కోటి రూపాయలు' అంటేనే, అది ఊహకి అందదు. అలాంటిది 'వంద కోట్లు'

అదేదో 'వంద పైసలు' అన్నట్టుగా చెప్పేస్తాడు.

"ఎలా సంపాదిస్తారు అంత బిజినెస్సు?"

"సంపాదిస్తాం! చూస్తూ వుండు!"

కాళ్ళకి చెప్పులు లేకపోయినా లక్ష్యం లేకుండా తిరిగిన మురళేనా ఈ మురళి? – అని తెల్లబోవడం తల్లి వంతవుతుంది.

కానీ, 'ఈ మురళి చిన్ననాటి మురళే' అని రజనిని ఎంచుకోవడంలో నిరూపించుకున్నాడు.

స్నేహితులు ఎన్నెన్ని సంబంధాల గురించో చెప్ప కొచ్చారు. కట్నాలూ కానుకలూ ఆశ చూపించారు. దేన్నీ లక్ష్యపెట్టలేదు మురళి. ఏదీ వల్లకాద న్నాడు. పెళ్ళిచూపులకి రానన్నాడు. ఆఫీసు పనుల మీద వేరే కంపెనీలకు తిరిగి నప్పుడు పరిచయమైన రజనిని ఎంచుకున్నాడు.

ఆ అమ్మాయిని తీసుకొచ్చి తల్లికి చూపించాడు.

"నీ ఇష్టమే నా ఇష్టం నాన్నా!" అని రుక్మిణి సంతోషించింది. ఆ అమ్మాయి 'వేరే కులం' అని తెలిసి మరీ సంతోషించింది.

"కుర్రాడు బోలెడు సంపాదించుకుంటున్నాడు. రంగ రంగ వైభవంగా పెళ్ళి చేద్దాం. తండ్రిని కూడా పిలుద్దాం. సిగ్గొస్తుంది వాడికి" అన్నారు స్నేహితులు.

మురళి సరదాపడి ఒప్పేసుకుంటాడేమోనని రుక్మిణి భయపడింది. కానీ, తల్లి కన్నా ముందు మురళే ఆ మాటలన్నీ ఎగర గొట్టాడు.

అసలు వాళ్ళిద్దరూ నలుగురు స్నేహితుల్ని వెంట బెట్టుకుని రిజిస్టరాఫీసుకి వెళ్లారు. రెండు ఫొటోలు దిగారు. అందరూ ఇంటికి వచ్చి ఒక పూటంతా సంతోషంగా తిని తిరిగారు. అయిపోయింది పెళ్ళి!

పెళ్ళినాటికి రజనికి జీతం వెయ్యి లోపు. మురళి జీతం పదిహేను వేలు దాటింది.

"నా జీతంతో పోలిస్తే నీ జీతం పదిహేనో వంతుకూడా లేదే!" అన్నాడని ఒకరోజు రజని నవ్వుతూ చెపుతోంటే రుక్మిణి మొహం చిట్లించింది. మురళి అన్నదానికీ, ఆ మాటలు రజని నవ్వుతూ చెప్పిన దానికీ కూడా రుక్మిణికి కోపం వచ్చింది.

"అవేం మాటలు మురళీ? అలా అంటే ఆ అమ్మాయి చిన్నబుచ్చుకోదూ?" అంది.

"సరదాగా అన్నా. అంతే."

"అదేం సరదా? ఎవరి వుద్యోగం వాళ్ళకి గొప్ప... చిన్నప్పటి సంగతులన్నీ మరిచిపోయిన ట్టున్నావే! నేనూ ఆయాగా చేరిన మొదట్లో 'వంద' రూపాయలిచ్చే వారు, అదే మహా ప్రసాదం అనుకుంటూ బతికాం. గుర్తులేదా?"

మురళి కొంచెం సిగ్గుపడ్డాడు–

"నిజంగా సరదాగా అన్నానమ్మా!" అని మళ్ళీ చెప్పకున్నాడు.

ఆ రోజు అలా అన్నాడా? మళ్ళీ ఒక రోజు "రజనికి ఆ వుద్యోగం ఎందుకు అసలు? మనకేం లోటనీ?" అన్నాడు, తల్లితో రజని ముందు.

రజని ఏం కష్టపెట్టుకుంటుందో అని రుక్మిణి కంగారు పడింది. కానీ, రజని నవ్వుతోనే చూసింది.

రుక్మిణి, మొహం చిట్లిస్తూ "ఏం మాట్లాడుతు న్నావు మురళీ? మతి వుండే మాట్లాడుతున్నావా? నీకు పెద్ద జీతం వుందని ఆ అమ్మాయి ఇంట్లో కూర్చోవాలా? భార్యని లోటు లేకుండా పోషి స్తావా? నువ్వు అనవలసిన మాటలేనా ఇవి?" అని కోపంగా మాట్లాడింది.

అప్పటినించీ రజని వుద్యోగం గురించి ఎత్తడం మానేశాడు.

* * *

ఎప్పుడూ కంపెనీ! కంపెనీ! కంపెనీ! ఇంటా బైటా కంపెనీ జపం తప్ప రెండో మాట లేదు. పొద్దున్న తొమ్మిదికి వెళ్తే రాత్రి పదికో పదకొండుకో రావడం! ఒక్కోసారి పన్నెండుకి! రోజుకి పధ్నాలుగు గంటలో పదహారు గంటలో కంపెనీ కోసమే!

ఒక్కోరోజు ఎగురుకుంటూ వస్తాడు "గవర్నమెం టునించీ మాకు యాభై లక్షలకి ఆర్డరు వొచ్చింది" అంటాడు పొంగి పోతూ.

మర్నాడో మూడో నాడో నీరసంగా వొస్తాడు "వేరే కంపెనీ వాళ్ళు కొట్టేశారు మా ఆర్డరు. పోతే పోయిందిలే, దాని తాత లాంటిది, వన్ క్రోర్ ఆర్డరు... ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం" అంటాడు.

"సరే గానీ ఇంతాలస్యమైందేం?"

"ఎం.డీ.తో మీటింగ్ కోసం ఆగాల్సి వొచ్చింది. ఆయన గోవానించి రావాలి. ఫ్లయిట్ లేటైంది."

స్నానం చేసి వొస్తాడు "సేథీ అనీ మా ఎం.డీ. భలే క్లవర్... తమాషాగా మాట్లాడతాడు" అంటాడు. బోలెడు సార్లు తప్పే అంటాడు "మా డైరెక్టర్లంతా దొంగలు" అనీ! అంతలోనే సేథీ మంచివాడెలా అవుతాడో మరి!

"మంచి వాడు అన్నానా? 'క్లవర్' అన్నా. నిజంగా క్లవరే. వర్క్ కూడా తెలుసు"

"అబ్బా! పోనియ్యి! నువ్వసలు ఇంట్లో వున్నప్పుడు కంపెనీ సంగతులు మాట్లాడకు?" అని ఒక్కోసారి రజని కూడా విసుక్కుంటూ వుంటుంది.

"ఇవాళ పేపరు చూశావా?" అంటే,

"పేపరు చూసి వారం రోజులైంది" అంటాడు.

"ఇదేం వుద్యోగం? ఇంత ఘోరంగా వుంది! అందరూ ఇలాగే చేస్తారా ఈ కంపెనీలో?" అని రుక్మిణి ఆశ్చర్యపోతూ వుంటుంది.

మురళి గ్రూపు కన్సల్టెంట్ అయ్యాక ఇంటికి ఫోను కూడా వొచ్చింది. ఇక అర్ధరాత్రి దాకా ఎక్కడెక్కడనించో ఎవరో ఒకరు ఏదో ఒకటి అడుగుతూనే వుంటారు.

అన్నం తింటూ కూడా ఫోన్లు మాట్లాడతాడు. బిజినెస్ జర్నల్స్ చదువుతూ ఫోన్లో మాట్లాడతాడు.

రోజు మొత్తం మీద ఇంట్లో గడిపేది ఏడెనిమిది గంటలే! ఏడు గంటలు నిద్రకీ, మిగిలిన గంట స్నానాలకీ, పానాలకీ!

"కారుకి లోను ఇస్తారు. కొనుక్కొందామా?" అన్నాడు ఒక రోజు.

అసలు స్కూటరు కొన్నప్పుడే తల్లి బాగా అడ్డం చెప్పింది. "స్కూటర్ల మీద ప్రమాదాలు జరుగు తాయి. బస్సుల్లో తిరగరాదా?" అంది. కానీ, స్కూటరు తప్పలేదు. ఇప్పుడు 'కారు!'

"మీరిద్దరూ స్కూటరు మీద తిరుగుతూనే వున్నారు. ఇప్పుడు కారెందుకూ?" అని మళ్ళీ అడ్డం చెప్పింది తల్లి.

"మనం ముగ్గురం వెళ్ళాలంటే?"

"దాని కోసం కార్లు కావాలా? లేకపోతే వెళ్ళ లేమా?"

"కంపెనీ, లోను ఇస్తోంది కదమ్మా!"

"ఏనుగు కోసం కూడా లోను ఇస్తుందేమో

## రవీనాటాండన్ క్రొత్త వ్యాపారం

తొమ్మిదేళ్ల క్రితం 'పత్తర్ కే ఫూల్' సిని మాలో సల్మాన్‌ఖాన్ ప్రక్కన నటించి సినిమాల్లో ప్రవేశించిన రవీనాటాండన్, స్వంత గ్లామర్‌తో కొంతా తండ్రి రవి టాండన్ (దర్శకుడు) పేరుమీద కొంతా బాగానే పేరూ, డబ్బూ సంపాదించుకోగల్గింది. అక్షయ్‌కుమార్‌తో వ్యవ హారం బెడిసి కొట్టాక ఇప్పుడు దృష్టి మళ్లించి ఆర్.టి ఎంటర్‌టైన్‌మెంట్ అనే బ్యానర్ స్థాపించి టెలివిజన్ కోసం సాఫ్ట్‌వేర్ ప్రొడక్షన్ మొదలుపెట్టింది.





## మనీషా ముగ్ధ సౌందర్యం

సాధారణంగా హీరో హీరోయిన్లంతా తెర మీద బాగా కన్పించడానికి తీసుకునే శ్రద్ధ అంతా ఇంతా కాదు. అదే హీరోయిన్లయితే ఇంకా తాపత్రయపడతారు. మనీషా కోయిరాలా విషయానికొస్తే ఒకసారి మేకప్ రూంలో దూరాక బయటకు రావాలంటే యూనిట్ వాళ్లంతా ఎదురుచూసి, ఎదురుచూసి శోష వచ్చి పడిపోయే టైమవుతుంది. కానీ అలా బయటకొచ్చిన మనీషా ముగ్ధ మోహన సౌందర్యం చూసాక మాత్రం అలసటంతా మర్చిపోయి పనిలో నిమగ్నమవుతారు.

చూడు!"

అప్పటికి కారు గోల తప్పింది.

అదేం కంపెనీయో గానీ అస్తమానూ ఫంక్షన్లే. పెద్ద ఉద్యోగాల్లో వున్న వాళ్ళందరికీ అస్తమానూ డిన్నర్లూ, ప్రెజెంట్లూ!

మురళి, నెలకో రెణ్ణెల్లకో ఏదో ఒక వస్తువు ఇంటికి తెస్తూనే వుంటాడు.

"ఇవాళ మా కంపెనీ 'డే' అయింది" అని భూతంలాంటి వల్లకోటు తెచ్చాడు ఒక రోజు. దాని మీద కంపెనీ పేరు.

ఇంకో రోజు అరడజను కాఫీ కప్పులు, వాటి మీదా కంపెనీ పేర్లే!

ఒకసారి కూర గిన్నెలు! చెవుల పిల్లుల్లాగా ఇంతింత చెవులు వాటికి! వాటి మీదా కంపెనీ పేర్లే!

ఒకసారి నీళ్ళ జగ్గు! ఒకసారి సూట్‌కేసు! ఒకసారి హాట్ బాక్స్! ఒకసారి...!

చూసి చూసి రజని కూడా విసుక్కోవడం మొదలు పెట్టింది. "డబ్బే ఇవ్వరాదూ? డబ్బు ఇస్తే మనకి కావలసినవి మనం కొనుక్కుంటాం. మనకేం కావాలో వాళ్ళకేం తెలుస్తుంది?... ఈ కప్పులు చూడు! లోటాల్లాగా ఇవేం కప్పులూ? తెల్లగా ముద్దుగా వుండాలి గానీ... అబ్బబ్బా! ఈ సామాన్లు సర్దలేక చచ్చి పోతున్నాము" అంది చాలా సార్లు.

"మనకి అక్కర్లేకపోతే ఎవరికన్నా ఇచ్చెయ్యండి" అన్నాడు మురళి.

ఒకరోజు ఇంటికి రాగానే "అమ్మా! నీకు మంచి చీరలు వున్నాయా?" అన్నాడు.

"అదేవిటి? ఎందుకూ?"

"వచ్చే వారం మా కంపెనీలో ఫేమిలీస్ డే. నువ్వూ రావాలి! రేపు ఏదన్నా పట్టుచీర తెచ్చెయ్యనా?"

"మీ కంపెనీ భజన మేం కూడా మొదలు పెట్టాలా? మమ్మల్ని ఇలా బతకనివ్వు" అంది రుక్మిణి.

ఆ 'ఫేమిలీస్ డే' రోజు తను కోటూ, టయ్యూ, వేసుకొని ముస్తాబయ్యాడు. రజని ఏం చీర కట్టుకోవాలో, తల ఎలా దువ్వు కోవాలో తనే డిక్టేట్ చేసి తీసుకు పోయాడు.

చాలా తొందర్లోనే, రైల్లో ఫస్టు క్లాసు ప్రయాణీకుల స్థాయిని కూడా దాటి పోయి, విమాన ప్రయాణాల స్థాయికి ఎదిగాడు. కంపెనీల పనుల మీద ఎక్కడికి వెళ్ళాలన్నా విమాన ప్రయాణాలే. "గోవాలో అర గంట మీటింగ్ వుంది" అంటాడు. పొద్దున్న వెళ్ళి సాయంత్రం వస్తాడు. లేకపోతే కలకత్తా బ్రాంచిలో ఇంటర్వ్యూలు! అదీ గాకపోతే, ఢిల్లీ లోనో, బెంగుళూరు లోనో ఏదో ట్రయినింగు!

ఊళ్ళో వున్నప్పుడైతే అర్ధరాత్రికైనా ఇంటి కొస్తాడు. పొరుగూళ్ళు పోతే... విమానాల మీద అయితే ఏమిటి... ఇరవై నాలుగ్గంటలూ కంపెనీ కోసమే! హోటళ్ళలోనే తిండీ నిద్రా! ఇంకా పిల్లలు లేకపోబట్టి సరిపోయింది గానీ, లేకపోతే ఎప్పుడంటే అప్పుడు బైటికి పోతోంటే... పిల్లలతో ఎన్ని కష్టసుఖాలు వుంటాయి!

"మురళి ఎక్కడికి వెళ్ళినా విమానాల మీదే నంటగా?" అని వాళ్ళూ వీళ్ళూ అదేదో భాగ్యం అయినట్టి అడుగుతారు. పైకి అలాగే వుంటుంది. ప్రయాణం అప్పుడల్లా ప్రాణాలు అరచేతిలో పెట్టుకునే వెళ్తాడు. వెళ్ళే ముందు రజనితో నవ్వులాటకి "రజనీ! మళ్ళీ వస్తానో లేదో! రాకపోతే నా స్కూటరు నువ్వు తీసేసుకో" అంటాడు.

పాపం ఆ అమ్మాయి కళ్ళనీళ్ళు పెట్టుకున్నంత పని చేస్తుంది.

"సరదాకి అన్నా లెద్దూ" అంటాడు.

"అదేం సరదా?" అని మొహం ముడుచుకుంటుంది.

విమానం నేల మీదకి దిగి, అందులోంచి బైటికి దూకగానే "హమ్మ! బతికాను ఈ రోజుకి" అనుకుంటానని చెపుతాడు, ఇంటికొచ్చి.

ఒక్కోసారి గుండె ఆగిపోయినంత పని అవుతుంది. ఒక్కోసారి చెప్పలేనంత జాలేస్తుంది. వేళ పట్టుకి తిండి వుండదు. నిద్ర వుండదు. జీతం చూస్తే వేలు వేలు! 'ప్రమోషన్లు' అంటారు! 'అవార్డులు' అంటారు! ఎప్పటికప్పుడు ఏదో ఒకటి వడేసి, కంపెనీ పిచ్చిలో ఇరికించేస్తారు.

జీతాలూ ప్రమోషన్లూ వొచ్చి పడుతుంటే, కంపెనీకి ఇంకా ఇంకా అంటిపెట్టుకు పోక ఏం చేస్తాడు? రోజు రోజుకీ అలాగే తయారవుతున్నాడు.

హఠాత్తుగా ఒక్క పూటలో ఏ వూరో బైల్దేరాలంటే "అబ్బా! ఇప్పుడా?" అనుకోడు. వెళ్ళాలి మరి! కంపెనీ పని! అర్జెంటు పని! డ్యూటీ! వెళ్ళకపోతే ఎలాగ?"

ఎక్కడి కెళ్ళినా చాలా సార్లు ఫొటోలు తీసుకొస్తాడు. అదేం కంపెనీయో, అదేం వుద్యోగాలో గానీ, ఆడా మొగా అందరూ ఫేషన్ పెరేడ్లకి వొచ్చినట్టే వుంటారు ఆఫీసుల్లోకూడా. అందరూ ఖరీదైన బట్టలే. ఆడపిల్లలు కూడా టైట్ జీన్స్‌తో, జుట్లు విరబోసుకుని, మేకప్పులతో మెరిసిపోతూ వుంటారు. ఆడా మగా ఒకళ్ళ భుజాల మీద ఒకళ్ళు చేతులు వేసుకుని వేళ్ళాడుతూ వుంటారు.

అలాంటి ఫొటోలు చూసి నప్పుడు రుక్మిణికి చాలా దిగులేస్తోంది, "మురళీ! నువ్వీ కంపెనీలో కాకుండా, ఏ బట్టల మిల్లులోనో, ఏ పంచదార మిల్లులోనో, ఇంకెక్కడో చిన్న వుద్యోగంలో అయితేనే బాగుండేది. ఏం వుద్యోగం ఇది?" అని విసుక్కుంటుంది.

మురళి నవ్వుతాడు – "ఇప్పుడు నా జీతం ఎంతనుకుంటున్నావు? ముప్పై వేలు! టాక్సులకే చాలా పోతుందనుకో!" అంటాడు.

"జీతం ఎంత పెరిగితే ఏం లాభం? ఎలా తయారవుతున్నావో చూసుకో! రోజూ పేపరన్నా తీరిగ్గా చూస్తున్నావా? లైబ్రరీకి వెళ్ళి ఎన్నాళ్ళయింది? పుస్తకాలే మానేశావు. పాటలు వినడం మానేశావు. ఎక్కడే మీటింగు వున్నా పరిగెత్తే వాడివి. వాటి ధ్యాసే పోయింది. పోనీ ఇంట్లో ఒక్క గంటన్నా వుంటున్నావా?"

"ఈ సీజన్‌లోనే కొంచెం బిజీ అమ్మా!"

"ఎప్పుడూ ఇదేగా చెప్పేది? రోజుకి ఏడెనిమిది గంటలకన్నా కంపెనీలో ఎందుకు వుండాలి? దానికి ఎంత జీతం ఇస్తారు అంతే ఇవ్వమను, అంతకన్నా ఏం చేసుకుంటావు 'వేలు' సంపాదించి?"

నవ్వుతాడు తల్లి మాటలకి. ఒక్కోసారి వూరుకుంటాడు, పట్టించుకోకుండా.

చిన్న వుద్యోగంలో వున్న రోజుల్లో సాయంత్రం కాగానే ఇంటికి పరిగెత్తుకొచ్చేవాడు. తల్లి వంట పనిలో వుంటే "నువ్వు బట్టల పని చూసుకో! నేను చేసేస్తాను. లేక పోతే ఏదన్నా చదువుకో! వెళ్ళు" అని చేతుల్లో పని లాక్కునే వాడు.

ఇప్పుడు ప్రతీ సంతోషమూ కంపెనీకే! పుస్తకాలు చదువుకునే కాలమూ కంపెనీకే! కబుర్లు చెప్పకునే కాలమూ కంపెనీకే! కలిసి అన్నాలు తినే కాలం కూడా కంపెనీకే! మొత్తం జీవితమే కంపెనీకి!

"ప్రమోషన్లు ఇస్తారనీ, జీతాలు పెంచుతారనీ రోజంతా వుద్యోగమేనా? ఇల్లూ సంసారం లేవూ నీకు? ఆ అమ్మాయి చూడు సాయంత్రాని కల్లా ఇంటికి వొచ్చేస్తుంది. నువ్వెందుకు రావు? మిగిలిన పని మర్నాడు చేసుకో. సాయంత్రం నించీ నీకోసం చూస్తూ వుంటుంది. అర్ధరాత్రప్పుడు వూడి పడతావు. ఒకరోజా, రెండ్రోజులా? ఎన్నాళ్లు సహిస్తారు ఎవరైనా? ఇలాగే ఎప్పుడూ ఆఫీసులనీ... కంపెనీలనీ మొగవాళ్ళు ఇల్లు పట్టకుండా తిరుగుతోంటే ఆడవాళ్ళు ఏం చేస్తారో తెలుసా? చూసీ చూసీ మనసు విరిగి కాస్త తీరిగ్గా మాట్లాడే మొగాళ్ళ మీద మనసు పెట్టుకుంటారు. ఒక రోజున ఇంట్లోంచి బైటికి పోతారు. అలాంటి దేదో జరిగితేనే గానీ నీకు తెలిసి వొచ్చే లాగా లేదులే."

తల్లి అంత గట్టిగా మందలించినా సరే నవ్వి "నీకు అన్నీ భయాలే" అంటాడు.

"నాకు భయాలే మరి! నీకు మాత్రం ధైర్యం, నీ 'ముప్పై వేలు' చూసుకుని! అంత ధైర్యం నాకెలా వొస్తుంది చెప్పు?" అంటుంది రుక్మిణి.

అలాంటి పోట్లాట ఏదో జరిగాక నాలుగు రోజులు కాస్త తొందరగా వొస్తాడు, తర్వాత మళ్ళీ మామూలే! "అర్జంట్ మీటింగ్ వొచ్చి పడింది. తప్ప లేదు" అంటాడు. లేకపోతే 'ప్రాజెక్టు ఫైనలైజేషన్!' 'టార్గెట్ రీచ్ అవ్వాలి!"

రజని ఏం కష్టపెట్టుకుంటుందో అని రుక్మిణికి ఒకటే దిగులు! ఆ అమ్మాయికి, ఏం జరుగుతోన్నా కోపం తెచ్చుకోవడమే తెలీనట్టు వుంటుంది.

అలాంటి మెతక మనిషి కూడా అప్పుడప్పుడూ మొహం వేళ్ళాడేసుకుని ముభావంగా తిరుగుతూ వుంటుంది.

ఎలా నచ్చచెప్తాడో, ఎలా బతిమాలతాడో గానీ కాస్సేపటికే ఆ అమ్మాయి నవ్వు మొహంతో కనపడి అత్తగారి భయాలన్నీ నమ్ముచేస్తూ వుంటుంది.

మిగిలిన చికాకులన్నీ ఒక ఎత్తూ, శ్రీలతతో వ్యవహారం ఒక్కటే ఒక ఎత్తూ! దీన్ని ఎలా సహించడం?

తనే ఎంచుకుని తన ఇష్టంతోనే ఒక మనిషిని తన జీవితంలోకి తెచ్చుకున్నాడు. ఈ మనిషి మీద ఎంత శ్రద్ధతో వున్నాడో, అవతల మనిషి మీద ఎంత ఆసక్తితో వున్నాడో తెలిసి పోవడం లేదూ?

మొదట్లో ప్రతి రోజూ రాత్రిపూట ఇద్దరూ కలిసి నవ్వుకుంటూ కబుర్లు చెప్పకుంటూ అన్నాలు తినేవారు.

రజని ఏదన్నా నవల చదువుతోంటే తను పడుకొని సంతోషంగా వినేవాడు.

కాస్సేపు తను కలెక్ట్ చేసిన పాటలన్నీ వేసి వినిపించేవాడు.

రజనితో మాట్లాడ్డానికి తహతహలాడుతోన్నట్టు వుండే వాడు.

ఎలా మారాడో... ఎప్పుడు మారాడో... రజని ఆ మార్పే గమనించినట్టే కనపడదు.

"అన్నాలు తిందామా?" అని ఆ అమ్మాయి అడిగితే, బిజినెస్ జర్నల్లో మొహం పెట్టుకుని- "నువ్వు తినెయ్యి" అంటాడు.

ఆ అమ్మాయి కాస్సేపు చూసి ఆ పనే చేస్తుంది. మనసు కష్టపెట్టుకోదు.

ఆ అమ్మాయి ఏదన్నా చదువుతోంటే వింటూ వున్న వాడల్లా ఫోను రాగానే పరిగెత్తుతాడు. శ్రీలతే! కాలక్షేపం కబుర్లు పావుగంట సేపు! అప్పటికి ఫోను పెట్టి, వెనక్కి రాగానే రజని ఎప్పటిలాగే మళ్ళీ చదువుతుంది.

"పుస్తకం విసిరేసి లేచి పోదేం?" అనిపిస్తుంది రుక్మిణికి.

నిన్నటి దాకా రుక్మిణికి కూడా కొడుకు మీద అనుమానం లేదు. కానీ, కళ్ళ ముందు ఎన్ని జరుగుతోన్నా సందేహించక పోతే, అంత గుడ్డి ప్రేమ ఎవర్ని రక్షిస్తుంది?

* * *

టాక్సీ దిగి ఇంట్లో కాలు పెట్టగానే "రజనీ! వొచ్చేశా! నా స్కూటరు నాకే ఇచ్చెయ్యాలి సుమా!" అని అంటాడు.

క్షేమంగా వచ్చేశాడనే సంతోషంతో రజని నవ్వింది.

అప్పటినించీ టూరు కబుర్లు చెపుతూనే వున్నాడు.

"ఆ బీచ్‌కి వెళ్ళాం, ఈ థియేటర్‌కి వెళ్ళాం, షిప్పులో తిరిగాం" అంటూ.

సూట్‌కేస్ తెరిచి జీడిపప్పు పేకెట్లు భోజనాల టేబుల్ మీద పడేశాడు.

"అమ్మా! నీకే" అంటూ పట్టు కుచ్చుల్లాంటి చెప్పులు తెచ్చి తల్లి పాదాల దగ్గిర పెట్టాడు.

రజని మీదకి చీర పేకెట్ విసిరాడు హాస్యంగా "చూడు లత సెలెక్ట్ చేసింది... అరే, మరిచే పోయాను" అంటూ ఫోన్ దగ్గిరికి పరిగెత్తాడు. లతా వాళ్ళింటికి ఫోన్ చేసి 'ఇంటికి చేరిందా?' అని వాకబు చేశాడు. "ఆ... ఇంకా రాలేదా?" అని కంగారు పడ్డాడు. "రాగానే చెయ్యమనండి" అని ఫోను పెట్టేశాడు.

"అర్జంటుగా స్నానం చెయ్యాలి" అంటూ బాత్ రూమ్‌లోకి పరిగెత్తాడు.

బైటికి రాగానే "ఎవరైనా ఫోన్ చేశారా?" అన్నాడు ఆతృత పడుతూ.

"లేదు" అంది రజని ముభావంగా.

"లేదా?" అంటూ ఫోన్ దగ్గిరికి పరిగెత్తాడు. అవతలనించీ ఆ అమ్మాయే మాట్లాడింది.

"ఇప్పుడే, చేద్దాం అనుకుంటున్నాను" అంది.

"నేనెంత కంగారు పడుతున్నానో తెలుసా? నేనే డ్రాప్ చేసేసి ఇటు వొస్తే పోయేది అనుకుంటున్నాను, సర్లే, సేఫ్‌గా చేరావు. పెట్టేస్తున్నా?" అని ఫోన్ పెట్టేశాడు.

"అన్నం పెట్టెయ్యనా?" అంది రజని అప్పటి దాకా ఎదురు చూస్తూ నిలబడి.

ఆ మాటకి జవాబు చెప్పకుండానే "అమ్మా నీ జ్వరం తగ్గిందా?" అంటూ తల్లి గదిలోకి వెళ్లాడు.

రుక్మిణి అంతా వింటూనే వుంది. కొడుకు

## ప్రేమలో పడ్డ రమ్యకృష్ణ

దర్శకుడు రాఘవేంద్రరావు పుణ్యాన గ్లామర్ పాత్రల్ని ఎడాపెడా వాయించి పారేసిన రమ్య కృష్ణ ఇప్పటికీ తనలో ప్రేక్షకులకి నచ్చే అందం ఆకర్షణ పుష్కలంగా ఉన్నాయంటోంది. అను కోకుండా ఈ మధ్య ప్రేమలో పడ్డానని కూడా చెప్తోంది. అయితే అతగాడు పేరు చెప్పను గానీ మీరే ఊహించుకోండని చిన్న క్లూ ఇచ్చింది. అతడు పెద్ద అందగాడు కాదు కానీ, అపరిమితమైన తెలివితేటలతో నా హృదయాన్ని దోచుకున్నాడని సిగ్గంతా బుగ్గల్లోకి తెచ్చుకుంది.





### గుట్టు విప్పిన సాక్షి శివానంద్

సినిమాల్లో యథాశక్తి బట్టలు విప్పడానికి ఏమాత్రం అభ్యంతరం లేని ముంబాయి ముద్దుగుమ్మ సాక్షిశివానంద్‌కి తెలుగు సినిమాల్లో అవకాశాలు ఆశించిననంత జోరుగా ఏమీ రావడం లేదు. దానికి కారణాలు చెప్పిన పాత్రలు ఓ పట్టాన నచ్చకపోవడం, ముంబాయి హైదరాబాదుకి ఫ్యామిలి మొత్తానికి విమాన ఖర్చులు నిర్మాతలే భరించాల్సి రావడం ఇలా సవాలక్ష చెవుతున్నారు. ఇవేమీ నిజం కాదనీ కావాలంటే తనని ఇంతకు ముందు వాడుకున్న వాళ్ల నడిగి తెలుసుకోవచ్చు నంటోంది.

చేష్టలు చూస్తోనే వుంది. మొహం చిట్లిస్తూ "జ్వరం నాకు కాదులే. రజనికి. అన్నం తినేసి రా! మాట్లాడుకోవచ్చు" అంది.

హాల్లోకి పరిగెత్తాడు "సారీ రజనీ! మర్చే పోయాను. ఇప్పుడు బాగానే వుందిగా? అన్నం పెట్టేస్తావా?" అంటూ టేబుల్ దగ్గిర కూర్చున్నాడు.

రజని కొంచెం నవ్వు మొహంతో భోజనం వడ్డించే కార్యక్రమం ప్రారంభించింది.

"వచ్చే వారం మళ్ళీ వెళ్ళా లేమో! ఇంకా ఫైనలైజ్ కాలేదు. ఒక్క రోజేలే!"

"గోవా యేనా?"

"కాదు, సేలం... అన్నట్టు చీర వచ్చిందా?"

రజని కొంచెం నవ్వింది. "బాగుంది."

"మరేంటనుకున్నావ్? లత టేస్ట్ చాలా ఫైన్‌గా వుంటుంది... ఇవ్వాళ ఆఫీసుకి వెళ్ళావా?"

"నిన్న కూడా వెళ్ళాను."

"జ్వరం తోటే!"

"తగ్గిందిగా?"

"రెండ్రోజులు రెస్ట్ తీసుకుంటే యేం? సెలవు పెట్టెయ్యక పోయావా? నీ ఆరోగ్యం కన్నా ఎక్కువా?"

రజని చిరునవ్వుతో వూరుకొంది. ఎంత అల్ప సంతోషమో!

భోజనం చేస్తోన్న పావు గంటలో రెండు సార్లు ఫోన్లు! వేరే వాళ్ళు!

తినడం పూర్తి చేసి తల్లి గదిలోకి వచ్చాడు. "అమ్మా! ఏంటీ మాట్లాడాలన్నావు? చెప్పు... భలే నిద్రొచ్చేస్తోంది. రెండ్రోజుల్నించీ సరిగా నిద్రే లేదు" అంటూ మంచం పక్కన కుర్చీలో కూర్చున్నాడు.

"అయితే వెళ్ళి నిద్రపో."

"కాదులే, చెప్పు"

"ఏం లేదు, వూరికే అన్నాను. మళ్ళీ వెళ్ళాలా ఎక్కడికన్నా?"

"ఇప్పుడు కాదులే. వొచ్చే వారంలో."

"అదేలే..."

తల్లి మొహంలో ఎంత చిన్న మార్పయినా మురళికి అర్థమై పోతుంది. "అమ్మా! ఎందుకలా వున్నావు? ఒంట్లో బాగా లేదా?" అన్నాడు కొంచెం కంగారుగా.

"అబ్బే! అదేం లేదు..." కొడుకు రాకముందు వున్న కోపం అంతా అడుగంటినట్టయింది.

"... నిన్నటినించీ ఏవిటో ఒకటే దిగులుగా వుంది...ఎప్పుడో మర్చిపోయినవన్నీ గుర్తొస్తున్నాయి... నీ చిన్నప్పుడు... మీ నాన్న సంగతి తెలిసినప్పుడు... మనిద్దరం... రాత్రి తెల్లవార్లూ వాకిట్లో కూర్చుని 'ఏం చేద్దాం, ఏం చేద్దాం' అని ఆలోచించాం. గుర్తుందా?"

మురళి తెల్లబోతూ "అదెందుకు ఇప్పుడు?" అన్నాడు.

"కాదులే చెప్పు! గుర్తుందా?"

"ఎందుకు లేదూ? బాగా గుర్తుంది."

"అప్పుడు మనిద్దరం కలిసి ఆలోచించుకున్నాం. ఇప్పుడు ఒక్కదాన్నే ఆలోచిస్తున్నాను ఏం చెయ్యాలీ, ఏం చెయ్యాలీ అని"

"ఎందుకూ? దేన్ని గురించీ?"

"దేన్ని గురించి వుంటుంది? మన గురించే.. అప్పుడు ఆ మనిషి చేసిన దుర్మార్గానికి ఇద్దరం ఒక్క మాటగా నిలబడి అతనితో సంబంధం తెంపేసుకున్నాం... ఇప్పుడు నువ్వే అలాంటి పనికి తలపడితే నేనేం చెయ్యాలి మురళీ? నువ్వే చెప్పు! బాగా ఆలోచించి చెప్పు!"

"నేనా? నే నేం చేశానమ్మా? నే నేం చేశాను?" అంటూ మురళి నిర్ఘాంతపోతూ చూశాడు.

"నువ్వేం చేశావో ఏం చేస్తున్నావో నీకే తెలుసు. అంత ఆశ్చర్యపోతా వెందుకు? మీ నాన్న మనకి చేసిన ద్రోహమే నువ్వు రజనికి చేస్తున్నావు. శ్రీలతతో నీ వ్యవహారాలు నేను కూడా గ్రహించ లేననుకుంటున్నావా? నేను కూడా చిన్న పిల్లని అనుకుంటున్నావా?" అంటూ రుక్మిణి కొడుకుని తీక్షణంగా చూసింది.

మురళి నోటిమాట రానట్టు అయ్యాడు. కంగారు పడుతూ "అమ్మా! అదేవిటి? శ్రీలతతో నా వ్యవహారాలేవిటి? అలా మాట్లాడుతున్నావేమిటి?" అంటూ ఆశ్చర్యంగా చూశాడు.

రుక్మిణి మొహం చిట్లిస్తూ అంది "ఎలా మాట్లాడుతున్నాను? వున్న సంగతే మాట్లాడుతున్నాను. లేని సంగతి కల్పిస్తున్నానా? నిన్ను నిష్కారణంగా అనుమానించడానికి నా మనసు ఒప్పుతుందా? కానీ, ఎన్నాళ్ళు వుంటాను కళ్ళు మూసుకుని? నువ్వు రజనితో అడుగడుగునా ఎంత నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నావో, ఆ శ్రీలత మీద ఎంత మోజుగా వుంటున్నావో, నేను గమనించడం లేదనుకుంటున్నావా మురళీ?"

"అయ్యయ్యో! అదేం లేదమ్మా! నిజం, నన్ను నమ్ము! కొంచెం సరదాగా వున్నాం, అంతే. అంత

### ఆరోజు కోసం చూస్తున్న రోజా

**తెలుగులో** ఒకముక్క కూడా అర్థం కాని బాలీవుడ్ అమ్మాయిల్ని, ఎర్రగా, బుర్రగా ఉన్నారనీ, అన్నీ చూపిస్తున్నారనీ తెచ్చుకుని పెట్టుకుంటున్న తెలుగు నిర్మాతల మీద తన అక్కసునంతా వెళ్లగక్కింది రోజా. అయితే అదే సమయంలో తన టాలెంట్‌ని గుర్తించి తనకి మంచి మంచి పాత్రలిస్తున్న తమిళ ఇండస్ట్రీని ఆకాశాని కెత్తేస్తూ, అయినా తాను మళ్లీ తెలుగులో ఓ ఊపు ఊపే రోజు వస్తుందనీ, ఆ రోజు కోసమే చూస్తున్నాననీ అంటోంది చిలిపి పెదవుల రోజా.





## అమితాబ్, సుభాష్‌ఘాయ్‌ల 11 కోట్లు

అమితాబ్ బచ్చన్, గోవిందాలతో వచ్చిన 'ఛోటేమియా – బడేమియా' సినిమాకి సమర్థకుడుగా అమితాబ్‌కి తన పాటకి గాను 11 కోట్ల రూపాయలొచ్చాయట. అయితే ఈ సినిమా హిట్టవుతుందని చెప్పిన అమితాబ్ ఆస్థాన పురోహితుడికి గిట్టింది మాత్రం పాతిక వేలేనట. ఇక సుభాష్‌ఘాయ్ తాను తీస్తున్న 'తాళ్' సినిమాకి ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షణకు గాను 11 కోట్ల రూపాయలకి బీమా చేసాడట.

కన్నా ఏం సంబంధం లేదమ్మా! అంతే... ఏం లేదు..."

"మురళీ! ఆ అమ్మాయితో నీకు ఏం వుందో ఏం లేదో ఈ మాటలు నువ్వు తల్లితో మాట్లాడాల్సిన మాటలు కావు. భార్యతో పది నిమిషాలు ఓపిగ్గా మాట్లాడ లేవు, ఆ అమ్మాయితో గంటలు గంటలు ఫోనులో ముచ్చట్లాడతావు. ఆఫీసులో కబుర్లు చాలక ఇంటి దగ్గిర కూడా ఫోన్లు పట్టుకు వేళ్ళాడతావు. ఎంత మోజు లేకపోతే ఆ పిల్ల తలకి మర్దనాలు చేస్తావు? చేతులు లాగి సరసాలాడతావు? అదంతా 'కొంచెం సరదా' మీ కంపెనీ వేషాల్లో! మీ నాన్నలాంటి వాడికి, వేరే కాపరం పెట్టినా తప్పేం లేదు. నీకు, 'కొంచెం సరదాగా తిరిగితే' తప్పేం లేదు! ఈ తప్పొప్పులు మీరే నిర్ణయించుకుంటే కాదు, ఆ కష్టం, కట్టుకున్నవాళ్ళకి తెలుస్తుంది.

రజనిని నువ్వే నీ ఇష్టంతో చేసుకున్నావు. ఆ అమ్మాయిని నీకెవరూ బలవంతంగా అంటగట్టలేదు. అయితే యేం? నీ మనసు మారిపోయింది. నీ ఆకర్షణలు మారి పోతున్నాయి. నీ చేతిలో లేని దానికి నువ్వు మాత్రం ఏం చేస్తావులే. అందుకే నీతో ఒక మాట చెప్పాలనుకుంటున్నాను.. ఎన్నాళ్ళు ఈ బందిఖానాలో వుంటావు?తెగించు! తెగించి నీ మనసులో బాధ రజనికి చెప్పెయ్యి!

నీ మీద నాకు ఇష్టం పోయింది అని చెప్పెయ్యి! నీ దారిన నువ్వు వెళ్ళిపో! కొత్త మోజు ఎక్కడ ఎన్నాళ్ళదాకా వుంటుందో అప్పటి దాకా అక్కడ ఆనందంగా వుండు! అది కూడా మారిపోతే ఇంకోటి రాదా? 'సరదాలకి' కరువా? లోకం నిండా 'సరదాలే' కదా?

రజని సంగతా? ఎవరి సంగతి వాళ్ళు చూసుకుంటారు. నువ్వేమన్నా ఆ అమ్మాయికి రక్షకుడివా? నువ్వు లేకపోతే ఆ అమ్మాయి చచ్చి పోతుందా? నన్ను పెళ్ళి చేసుకున్న మనిషి నన్ను వదిలి పేడితే నేను చచ్చి పోయానా? అలాగే, ఆ అమ్మాయి తన బతుకు తను బతుకుతుంది.ఆ ఆలోచన నీకు అక్కర లేదు.నీ దారిన నువ్వు వెళ్ళి పో! ఆ శ్రీలతతో మాట్లాడుకుని తొందరగా ఏర్పాటు చేసుకో! ఈ మాటే చెప్పాలను కున్నాను నీకు. అంతే... విన్నావు కదా? ఆ ఏర్పాటేదో చేసుకో."

మురళి కిందిపెదవి మీద కెత్తకుండా తల వాలేసి కూర్చున్నాడు.

"కట్టుకున్న వాడు నీసమెత్తన్నా అభిమానం చూపించలేదని నేనూ, కన్న తండ్రి ఎన్నడూ ప్రేమించలేదని నువ్వూ ఎంత క్షోభ పడ్డామో అంతా మరిచిపోయావు. నీ కాలం వచ్చినప్పుడు నువ్వూ అలాగే అలాగే తయారయ్యావు. ఆ మనిషి చేసింది దుర్మార్గం అయితే, నువ్వు చేసేది సన్మార్గం అవుతుందా? ఆ మనిషితో ఎందుకు తెగతెంపులు చేసు కున్నాం? అదే పని నువ్వు చేస్తే నీతో రాజీ పడతాననుకున్నావా? భర్తని ఎదిరించి బతికింది బిడ్డలతో రాజీలు పడడానికా? నీ చేష్టలు చూస్తూ తల వూపుతూ కాలం గడుపుకోమంటావా? అలా జరగదు. మురళీ ఎవరి దారి వాళ్ళు చూసుకుందాం. నా కుట్టు పని నాకు వుంది. నా ఆయా పని నాకు మళ్ళీ దొరక్కపోదు. 'తిండి' సంపాదించుకోవడం కష్టం కాదు. నీ దారి నీదీ! నా దారి నాదీ! ఇది చెప్పాలనే నిన్నటినించీ ఆలోచిస్తున్నాను... విన్నావు కదా?"

మురళి జవాబు చెప్పే ప్రయత్నం చెయ్యలేదు.

రజని నిర్ఘాంత పోతూ తలుపు దగ్గిర నిలబడి వింటోంది. అత్తగార్ని అంత కోపంగా ఎప్పుడూ చూడలేదు. భర్తని, అంత నిస్సహాయంగా కూడా ఎప్పుడూ చూడలేదు.

"రజనీ! కూర్చో! నీతో కూడా మాట్లాడాలి" అంది రుక్మిణి.

రజని మారు మాట్లాడకుండా బల్ల చివర కూర్చుంది.

"మురళితో మాట్లాడింది విన్నావా? ఆ శ్రీలతతో వ్యవహారం నీకు ఎలా వుందోగానీ నేను మాత్రం భరించలేక పోతున్నాను. నీతో మాట్లాడ్డానికి రెండు నిముషాలు కూడా శ్రద్ధ పెట్టడు, ఆ మనిషి కోసం ఫోను దగ్గిరే వేళ్ళాడతాడు. నువ్వు ఎంతో ముచ్చటగా పుస్తకం చదివి వినిపిస్తోంటే, అవతల మనిషి ఫోనులో పిలవగానే నిన్ను తోసి పారేసి, ఆ మనిషితో కాలక్షేపం చేస్తాడు.

అది చాలదూ నీ శరీరం దహించుకు పోవడానికి? నీ రక్తం ఉడికి పోవడానికి? అంతా నీ కళ్ళ ముందే జరుగుతూ వుంటుంది. అయినా నువ్వు మాడదల్చుకోవు. నువ్వు గట్టిగా బాధ పడడం నేను ఒక్కసారి కూడా చూడలేదు. ఇంత నిప్పుకి నీరెత్తినట్టు ఎందుకు వుంటావో నాకు అర్థం కాదు.

## నీలమ్ కొఠారి జాణతనం

చాలాకాలంగా సోమీఆలీతో పెళ్ళి విషయాన్ని కప్పదాటు వేస్తున్న సల్మాన్‌ఖాన్, తమ్ముళ్ళు సొహెయిల్, అర్బాజ్‌ల పెళ్ళిళ్ళు అయిపోతున్నా తన పెళ్ళి విషయంలో కిక్కురు మనడం లేదు. విషయం ఏమిటా? అని కూపీ లాగితే సూరజ్ బర్‌జాత్యా 'హమ్ సాథీ సాథ్ హై' లో చెల్లెలు పాత్ర పోషిస్తున్న నీలమ్ కొఠారీ సల్మాన్‌ఖాన్‌ని తృప్తి పరుస్తున్నట్లుగా తెలియవచ్చింది. సల్మాన్‌కి కూడా స్వంతవంట కంటె హోటల్ భోజనమే నచ్చినట్లుంది. కానీ ఆరోగ్యం జాగ్రత్త సుమా!



మురళికి నీ మీద ప్రేమ పోయిందని నీకు అర్థం కావడంలేదూ రజనీ? మనసులేని కాపరం ఎందుకని అతనికి చెప్పెయ్యరాదూ? అతని దారిన అతణ్ణి వెళ్ళిపొమ్మని వొదిలెయ్యరాదూ? నీకు ఇంకో దారి ఏర్పడేదాకా నీకు అండగా నేను వుంటాను. నన్ను నమ్ము! మురళిని ఈ బంధిఖానాసించి పంపించెయ్యి! అతనికి ఎవరితో ఆనందంగా వుంటే వాళ్ళతో బతకమని చెప్పు! నీతో ఆనందం లేదుకదా? అలాంటి మనిషితో జీవితం ఎందుకు నీకు?

చెయ్యలేవా అలాంటి పని? ఎందుకు చెయ్య లేవు? మురళి చేష్టలే బాగున్నాయా నీకు? ఇలాగే భరిస్తూ వుంటావా?

నీ జీతం కన్నా అతని జీతం ఇరవై రెట్లో పాతిక రెట్లో ఎక్కువ!

అతను నీకోసం కొనని వస్తువు లేదు. రేపో మాపో కారు కూడా తేబోతున్నాడు. రాబోయే కాలం అంతా ఇంతకన్నా సిరిసంపదలతో గడు స్తుంది.

కాక పోతే నువ్వు అతణ్ణి చూసీ చూడనట్లు వొదిలెయ్యాలి! వేలు సంపాదించే భర్త కదా? కంప్యూటర్ కంపెనీలో పెద్ద పదవిలో వున్న వాడు కదా? అతని సరదాలు అతనికి వుంటాయి. అతని కాలక్షేపాలు అతనికి వుంటాయి. నీ కోప తాపా లతో అతనికి కాళ్ళ బంధం కాకూడదు. ఆ వాక్య స్వేచ్ఛా అతనికి ఇచ్చేస్తే, నీ కోసం అతను ఎన్ని వస్తువులైనా కొంటాడు.

అందుకే నువ్వు ఇంత అణకువగా వుంటున్న ట్టున్నావు, మీ ఇద్దరితోటే పిచ్చెత్తినట్టుగా వుంది నాకు! ఇంకా ఎన్నాళ్ళు ఇలాగ?

ఇద్దరూ తేల్చి చెప్పండి!

ఎప్పట్లాగే మనం ముగ్గురం కలిసి వుంటామా? లేకపోతే రజనీ! మనిద్దరం కలిసి వుందామా?

అదీ ఇదీ కాక పోతే నా దారిన నేను వెళ్ళిపోనా?

ఏదో ఒకటి తేల్చుకోవాలి మనం!

మీతో సర్దుకోడం నా వల్ల కాదు. అది చేతనైతే నా బతుకు ఇంకోలాగా నడిచేది. అతని భార్యల్లో ఒక భార్యగా అక్కడే పడివుండేదాన్ని. అది చేతకా నప్పుడు ఇవ్వాళ కొడుకు చేష్టలు చూస్తూ, కొడుకు దగ్గిర పడివుండటం ఎలా చేతనవుతుంది? నా వల్ల కాదు."

రజని చెంపల మీదుగించీ జలజలా కన్నీళ్ళు జారిపోతున్నాయి.

తల వొంచి వెక్కివెక్కి ఏడవడం మొదలు పెట్టింది.

మురళి చప్పున లేచి రజని దగ్గిర నిలబడి "ఛఛ! వూరుకో! ఏం లేదు. వూరుకో" అని తన రుమాలుతో కళ్ళు తుడిచాడు.

రజని ఇంకా ఏడుస్తూనే వుంది.

మురళి కళ్ళల్లో కూడా నీళ్ళు తిరిగాయి.

తల్లిని చూస్తూ అక్కడే నిలబడ్డాడు.



అబద్ధాల చక్రవర్తి

తాజాగా తాను చేస్తున్న 'హరిశ్చంద్ర' సిని మాలో తాను చేస్తున్న పాత్రకోసం తడుము కోకుండా అబద్ధాలు చెప్పడం ప్రాక్టీసు చేస్తున్న చక్రవర్తి నిజంగా కూడా చాలా అబద్ధాలు చెప్తు న్నాడు. మచ్చుకు కొన్ని– తాను మణిరత్నాన్ని కొట్టాననీ, లైలాని గప్‌చుప్‌గా పెళ్ళి చేసు కున్నాననీ, శ్రీదేవి విషయంలో బోనీకపూర్‌తో తగాదా పెట్టుకున్నాననీ, రజనీష్ ఆశ్రమంలో ఆరునెలలు గడిపి వచ్చాననీ ఇలా చాలా.


# కేశవర్ధిని...
# పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం



పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనె.
అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన
శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.

కొద్ది చుక్కల కేశవర్ధినిని ఒక చెంచాడు కొబ్బరినూనెలో కలిపి శిరోజాలకి రోజూ రెండుసార్లు బాగా రాస్తే అవి ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా, నిగనిగ లాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.

ఈ రోజునే కేశవర్ధిని కొనండి.

ఆరునెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.



కేశవర్ధిని
తలనూనె

కేశవర్ధిని ప్రొడక్ట్స్ మద్రాసు-600 087